'స్థానికం' తర్వాతే కొత్త పింఛన్లు?

- హడావుడిగా దరఖాస్తుల స్వీకరణ
- స్థానిక ఎన్నికల చర్చతో వాటి జోలికి వెళ్లని ప్రభుత్వం

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

స్థానిక ఎన్నికల అంశంపై తెరపైకి రావడంతో కొత్త పింఛన్ల మంజూరు వెనక్కి వెళ్లిపోయినట్లు కనిపిస్తోంది. స్థానిక ఎన్నికలు జరుగుతాయన్న చర్చ నేపథ్యంలో ఇప్పుడు కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ చేపడితే ఎన్నికల్లో లబ్ధి కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందన్న బేరీజుతో ముందుకు వెళ్లకూడదని ప్రభుత్వం భావిస్తోన్నట్లు చర్చ నడుస్తోంది. కొత్త పింఛన్లను నవంబర్ నెల నుంచి ఇస్తామని ప్రభుత్వం దరఖాస్తుల సమయంలోనే ప్రకటించింది. ఈ నేపథ్యంలో కొత్త పింఛన్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఇప్పటికే స్క్రూట్నీ చేసి అర్హులైన వారికి నవంబరు నుంచి పింఛన్లు అందించే ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నా కనీసం వాటిపై కదలిక గానీ ప్రభుత్వం నుంచి ప్రకటన గానీ రాలేదు. ప్రతి నెల పింఛన్ల అందజేతలో భాగంగా ఈనెల ఒకటో తేదీన మంత్రులు, ఎమ్మెల్యేలు ఆ కార్యక్రమంలో పాల్గొన్నా కొత్త పింఛన్ల మంజూరుపై కనీసం ప్రస్తావించకపోవడం గమనార్హం. రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వారు రెండు లక్షల మంది వరకు ఉండొచ్చని ప్రభుత్వం అంచనా వేసింది. అదనంగా ఉంటే మరో లక్ష మంది వరకు పింఛన్ల అందజేతకు ప్రభుత్వం నిర్ణయించింది.రాష్ట్రంలో సుమారు ఐదేళ్లుగా కొత్త పింఛన్ల మంజూరు లేకపోవడంతో దరఖాస్తులు వెల్లువెత్తాయి. రాష్ట్రవ్యాప్తంగా 13.40 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ప్రభుత్వం మాత్రం గరిష్టంగా మూడు లక్షల మందికి ఇవ్వాలనుకుంది. ఇవి కనీసం 20 శాతం మందికి కూడా సరిపోని పరిస్థితి నెలకొంది.

పింఛన్ల దరఖాస్తులను పరిశీలిస్తున్న సచివాలయ సిబ్బంది (ఫైల్)

కొందరికి పింఛన్లు ఇచ్చి, కొందరికి తర్వాత విడతలో ఇస్తామని చెప్తే లబ్ధిదారులు తీవ్ర అసంతృప్తికి లోనయ్యే పరిస్థితి వస్తుంది. పాత పింఛన్ల జోలికి వెళ్లకుండా కొత్త పింఛన్ల మంజూరు విషయంలో కఠిన నిబంధనలు అమలు చేస్తూ మార్గదర్శకాలను వెలువరించింది. ఇంటి పన్ను రశీదు, కరెంట్ బిల్లు తదితర నిబంధనలతో పాటు సిక్స్ స్టెప్ వ్యాలిడేషన్ ద్వారా కొత్త పింఛన్లు మంజూరు చేయాలంటూ ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. నిబంధనల పేరుతో పింఛన్లు రాని వారంతా ప్రభుత్వంపై స్థానిక ఎన్నికల్లో తీవ్ర ఆగ్రహం వెళ్లగక్కే అవకాశం ఉందనే అంచనా వేసున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే వాటిపై ముందుకు వెళ్లకుండా ఉండటం మంచిదన్న భావనతో వాటిని హోల్డ్‌లో పెట్టినట్లు సమాచారం. ఎన్నికల తర్వాత కొత్త పింఛన్లు మంజూరు చేస్తామంటూ ప్రచార అంశంగా వాడుకోవడానికి ఉపయోగపడుతుందని అంచనాలకు వచ్చినట్లు అధికార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. పింఛన్లు ఎవరికి వస్తాయో ఎవరికి రావో తెలియదు కనుక అంతా తమకు ఓట్లు వేస్తారని ప్రభుత్వం ఎత్తుగడగా ఉన్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే కొత్త పింఛన్లపై ప్రభుత్వం నాన్చివేత ధోరణి అవలంభిస్తోందన్న చర్చ నడుస్తోంది.

రాజధాని అమరావతి పరిధిలో

మాస్టర్ ప్లానుతో గ్రామాల విలీనం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి పరిధిలోని ఆర్1 జోన్ కింద ఉన్న గ్రామాలను మాస్టర్ ప్లానుకు అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే ఇప్పుడున్న 24 రెవెన్యూ గ్రామాల్లోని రోడ్లను కూడా ప్లానులో ఉన్న రోడ్లతో కలపనున్నారు. ఉండవల్లి, పెనుమాక, నవులూరు, నిడమర్రు రెవెన్యూ గ్రామాలు ఇప్పటికే మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నందున రోడ్ల అనుసంధాన ప్లాను నుండి వాటిని మినహాయించారు. ఇంటిగ్రేషన్ ప్లానులో చేర్చారు. మాస్టర్ ప్లాను తయారుచేసే సమయంలో మేజర్ ఆర్టీరియల్, ఆర్టీరియల్ రోడ్లకు నిర్దేశించిన ప్రాంతంలోనే ప్రవేశం ఉండేలా ప్లాను రూపొందించారు. ఈ సమయంలో గ్రామాల నుండి వెళ్లే కనెక్టివిటీని పరిగణనలోకి తీసుకోలేదు. ఆర్1 జోన్‌గా పరిగణించి ప్లాను నుండి మినహాయించారు. మాస్టర్ ప్లాను రోడ్లను నిర్మిస్తున్న సమయంలో వెంకటపాలెంతోపాటు మరికొన్ని గ్రామాల్లో కనెక్టివిటీ సమస్య ఏర్పడింది. అలాగే వెలగపూడిలో ఇప్పుడున్న విజయవాడ-అమరావతి రహదారి మధ్యలో పొలవాగు వస్తుంది. మల్కాపురం తరువాత ఈ రహదారి వెళుతుంది. అక్కడ వంతెన నిర్మించడమా లేక ప్రత్యామ్నాయ ప్రధాన రహదారికి అనుసంధానం చేయడమా అనేది సమస్యగా ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత గ్రామాల్లో ఉండే రోడ్లను మాస్టర్ ప్లాను ప్రకారం నిర్మిస్తున్న రోడ్లకు కలపనున్నారు. ఎక్కడెక్కడ కలపాలి అనే అంశంపై సమగ్ర ప్లాను కూడా రూపొందించారు. అభిప్రాయ సేకరణ అనంతరం ఖరారు చేయనున్నారు. ఈ మేరకు సిఆర్‌డిఎ చట్టంలోని సెక్షన్ 39(1) ప్రకారం నోటిఫికేషన్ కూడా ఇచ్చింది.

గ్రామాలకూ ప్లాను

మందడం గ్రామం మధ్యలో నుండి ఈ రోడ్డు వెళ్లిన సమయంలో అక్కడి ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ల మధ్యలో ఆర్టీరియల్ రోడ్డు వేస్తే ఇప్పుడున్న రోడ్ల కనెక్టివిటీ పోతుంది. మధ్యలో నుండి రోడ్డు వెళ్లిన ప్రతి గ్రామంలోనూ అంతర్గత రోడ్ల సమస్య వస్తుంది. కొత్తగా రూపొందించిన ప్లాను ప్రకారం అంతర్గత రోడ్డు ఎవైతే కనెక్టివిటీ పోతుందో దాని నుండి ప్రధాన రోడ్డుకు కలవకుండా నిలిపేయడమా లేక సైకిల్, నడక మార్గం ఇవ్వడమా అనే అంశాలను పొందుపరిచారు. కొన్ని రోడ్ల ప్రధాన రహదారికి కలపాలనుకున్న రోడ్ల మధ్యలో ప్రైవేటు స్థలాలు ఉన్నాయి. వాటిని ఎలా తీసుకోవాలనే అంశంపైనా ఇప్పుడు ప్రధాన చర్చ జరుగుతోంది. మాస్టర్ ప్లాను రూపొందించిన తరువాత వాటిని కూడా తీసుకోనున్నారు. రాజధానిలోని తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి మండలాల పరిధిలో ఉన్న 24 రెవెన్యూ గ్రామాలన్నిటినీ మాస్టర్ ప్లానుతో అనుసంధానం చేయనున్నారు. ఎంటిఎంసిలో కలిసిన నేపథ్యంలో ఉండవల్లి, పెనుమాక, నవులూరు, నిడమర్రు గ్రామాలను రోడ్ల ప్లానింగు నుండి మినహాయించారు.

వికలాంగులకు జాతీయ విదేశీ విద్యా ఉపకార వేతనం

- డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

అర్హులైన వికలాంగ విద్యార్థులు 'జాతీయ విదేశీ విద్యా ఉపకార వేతనం'ను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వికలాంగులు, ట్రాన్స్‌జెండర్లు, సీనియర్ సిటిజన్ల సంక్షేమశాఖ డైరెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఉపకార వేతనానికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు మాస్టర్స్ డిగ్రీ కోసం సంబంధిత బ్యాచిలర్ డిగ్రీలో, అలాగే పిహెచ్‌డి కోసం సంబంధిత మాస్టర్స్ డిగ్రీలో కనీసం 55 శాతం మార్కులు, సమానమైన గ్రేడ్ సాధించి ఉండాలని వివరించారు. పథకానికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలు, ఇతర వివరాల కోసం కేంద్ర ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ https://depwd.gov.in/ ను సందర్శించాలని సూచించారు.

తౌషిక్ కేసు తప్పుదోవ పట్టిస్తున్నారు

- ఎంపి మాగుంట, ఎమ్మెల్యే ఉగ్రపై మందకృష్ణ మాదిగ ఆరోపణలు

ప్రజాశక్తి – ఒంగోలు సిటీ

తౌషిక్‌ను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు కట్టుకథలు అల్లి వాస్తవాలను మరుగునపరిచే ప్రయత్నం చేశారని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆరోపించారు. విద్యాసంస్థ యాజమాన్యాన్ని కాపాడేందుకు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కేసును తప్పుదోవ పట్టిస్తున్నట్లు విమర్శించారు. ఈ ఆరోపణలపై సంబంధిత ప్రజాప్రతినిధులు స్పందించాలని, తౌషిక్ మృతి, అతని తల్లి మౌలాబీ మరణంపై సిబిఐతో నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరాయకొండలోని శ్రీచైతన్య నవోదయ విద్యాసంస్థలో తౌషిక్ మృతి ఘటనకు సంబంధించి తమకు లభించిన సిసిటివి దృశ్యాలు, ఇతర సమాచారాన్ని పరిశీలిస్తే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ముఖ్యంగా సాయంత్రం 5.05 గంటల నుంచి 5.40 గంటల మధ్య ఏం జరిగిందో సమగ్రంగా విచారించాలని కోరారు. సిసిటివి ఫుటేజీ మాయమైందన్న ఆరోపణలపైనా దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. వార్డెన్లు బాష్మీ, ప్రవీణ్ కదలికలు, బాలుడి మృతదేహాన్ని తరలించిన తీరుపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. రౌడీషీటర్ సాయికృష్ణను పరామర్శించిన ముఖ్యమంత్రి.. న్యాయం కోసం ఎదురుచూస్తున్న తౌషిక్ కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు.

12న కలెక్టరేట్ వద్ద ధర్నా....

బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు మంద కృష్ణ మాదిగ ప్రకటించారు. సమావేశంలో తౌషిక్ తండ్రి సయ్యద్ అలీ, ముస్లిం ఫెడరేషన్ నాయకులు సుల్తాన్, రషీద్, విసికె పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆదినారాయణ, సిపిఐ న్యూడెమోక్రసీ నాయకుడు ఆర్.మోహన్, ఎస్ఎఫ్ఐ నాయకుడు సిహెచ్.వినోద్, రైతు కూలీ సంఘం నాయకులు కోటూరి, నాంచార్లు, విద్యార్థి జెఎసి రాష్ట్ర నాయకుడు జగదీష్, ముస్లిం డెవలప్‌మెంట్ సొసైటీ నాయకుడు భాషా తదితరులు పాల్గొన్నారు.

బంగారం దిగుమతులపై పన్ను మినహాయింపు రద్దు

న్యూఢిల్లీ : బ్యాంకులు, నామినేటెడ్ ఏజెన్సీలు దిగుమతి చేసుకునే బంగారం, వెండి, ప్లాటినంపై ఐజిఎస్‌టి (ఐజిఎస్‌టి) మినహాయింపును జిఎస్‌టి కౌన్సిల్ ఎత్తివేసిందని.. ఇకపై ఈ దిగుమతులపై 3 శాతం పన్ను వర్తించనుందని రెవెన్యూ కార్యదర్శి అరవింద్ శ్రీవాస్తవ తెలిపారు. అన్ని దిగుమతి మార్గాలు ఒకే పన్ను పరిధిలో ఉండాలనే ఉద్దేశంతోనే మార్చి 31తో ముగిసిన ఈ మినహాయింపును పొడిగించలేదన్నారు.

BEFORE THE HON'BLE ADDL. SMALL CAUSES JUDGE AND MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE
M.V.C. No. 1232/2026
PETITIONERS: Smt. T. Sudheena & others
-V/s-
RESPONDENTS: Sri. Shaik Chand Basha & another
NOTICE TO RESPONDENT No.1

To, **Sri. Shaik Chand Basha,** S/o. Abdul Rouf, Major, R/o. No.16/38E, Mohammad Pura Street, Kothapalli, Rayachoty Mandal, Annamayya Dist, Andhra Pradesh-516269.

WHEREAS, the petitioners have instituted the above petition against you and another claiming compensation of Rs. 60,00,000/- (Sixty lakhs) for the death of T.Raja S/o. T.Hassan, in a road traffic accident occurred on 6-2-2026 at about 00.30 AM, at Nimmanapalle your Lorry bearing registration No.AP-04-TU-0557. Therefore, you are circle, Madanapalle mandal, Annamayya dist, Andhra Pradesh with hereby summon to appear in this court in person or by a pleader on **11/11/2026** at **11:00 A.M.** to answer the same, failing which the above petition will be disposed off exparte.

Given under my hand and seal of court on this 07/10/2026

By Order of the Court, Assistant Registrar, Court of Small Causes, Bangalore

SRI. T.V. RAMESH, Advocate
'AMMA', 3rd Cross, Adarsha
Nagar, Malur-563130.
Kolar District.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జలవనరుల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
తేది : 03.10.2026
రూ. 91,09,093/-
తేది 12.10.2026 ఉ.11.00 గం.ల నుండి 26.10.2026 సా.3.00 గం.ల వరకు
https://www.tender.apeprocurement.gov.in
DIPRNo.21728/CL/ADVT/1/1/2021-22

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
TATA

క్ర. సం.	లోన్ ఖాతా నెం.			
2	TCHHF0876000100184783 & TCHIN0876000100188981.	[illegible]	[illegible]	08th October, 2026.

తేది: 10.10.2026

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE LIMITED
కార్పొరేట్ కార్యాలయం : "167-169" వ ఫ్లోర్, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600 015.
అనుబంధం- IV-A
9515154512
8886273806
ఈ-వేలం కమ్ అమ్మకం కొరకు ప్రజా ప్రకటన (అనుబంధం – IV A) (నియమం 8(6))
www.bankeauctions.com
HDFC BANK LTD.

ఇండియా షెల్టర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్.
India Shelter Home Loans
స్థిరాస్తి స్వాధీన ప్రకటన
రిజిస్టర్డ్ కార్యాలయం:- ప్లాట్-15, 6వ అంతస్తు, సెక్టార్-44, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, గురుగ్రామ్, హర్యానా-122002.

			స్వాధీన తేది
LAN : HLMDAHLONS	[illegible]	[illegible]	06-10-2026
LAN : LAMDVLLONS	[illegible]	[illegible]	06-10-2026
LAN : HLMDSVLONS	[illegible]	[illegible]	06-10-2026
LAN : HLMDSVLONS	[illegible]	[illegible]	06-10-2026
LAN : HLMDCHLONS	[illegible]	[illegible]	07-10-2026
LAN : HLMDCHLONS	[illegible]	[illegible]	07-10-2026

తేది: 10-10-2026,
ప్రదేశం: చిత్తూరు – ఆంధ్రప్రదేశ్

కెనరా బ్యాంక్ Canara Bank
చెన్నై స్పెషలైజ్డ్ ఎఆర్‌ఎం బ్రాంచ్ (02361)
ఇ-మెయిల్ : cb2361@canarabank.com
వెబ్‌సైట్ : www.canarabank.com

ఇ-వేలం అమ్మకపు నోటీసు

రూ.18,12,01,056.80/-
30/10/2026

(CERSAI ID: 400033194041)

రిజర్వ్ ధర : రూ.74,00,000/-	ఇఎండి ధర: రూ.7,40,100/-	బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/-

(CERSAI ID: 400032893000)

రిజర్వ్ ధర : రూ.76,70,000/-	ఇఎండి ధర: రూ.7,67,000/-	బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/-

రిజర్వ్ ధర : రూ.4,33,21,000/-	ఇఎండి ధర: రూ.43,33,100/-	బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/-

(CERSAI ID: 400033193072)

రిజర్వ్ ధర : రూ.14,20,000/-	ఇఎండి ధర: రూ.1,42,000/-	బిడ్ పెంపుదల మొత్తం రూ.50,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం
30/10/2026 ఉ॥ 10.30 నుండి 11.30 వరకు

29/10/2026, ఉ॥ 10.00 నుండి సా॥ 5.00 గంటల మధ్య

RTGS/NEFT
www.canarabank.com
044-2849 6339/2849 6900
cb2361@canarabank.com
7046612345 / 6354910172 / 8291220220/ 9892219848 / 8160205051
support.baanknet@psballiance.com / support.baanknet@procure247.com
https://baanknet.com

తేది : 08/10/2026,